# కొత్త రచయితలు

ఉదయమే లేచి స్నానం చేయడం నాకలవాటు. ఆ రోజు శనివారం కావడం వల్ల తలంటుపోసుకున్నాను. అమ్మ ఇచ్చిన టీ త్రాగి డైరీ చేతితో బయటి వరండాలోకి వచ్చి రాయడానికి పూనుకొన్నాను. ఆ రోజుటి పేజీ కోసం పేపర్లు తిరగేస్తుంటే ఠక్కున ఒక పేజీ దగ్గర ఆగి అప్రయత్నంగా దానివంక చూశాను.

అంతే! కంటి కొలనుల నుంచి రెండు కన్నీటి బిందువులు జారి బుగ్గలపై ఇంకిపోయ్యాయి. నా ప్రశాంత జీవితంలో అలజడి సృష్టించిన ఒక దేవత నన్ను పిచ్చిగా ఆలోచింపజేసిన ఒక వనిత, మంచి మనసుతో ఊరడించే ఒక సుమధుర చరిత, నవ్వులతో ఆహ్లాదపరిచే పరమ పవిత్ర – నా జీవితానికి వెలుగునిచ్చిన ఓ ఆశాజ్యోతి, నా విజయాలకు తోడ్పడిన ఓ పూల హారతి.

ఆకాశంలో తళుక్కుమని మెరిసిన ఓ తార!

ఓ ఉజ్వల!!

గతంలోకి వెళ్ళాను–

నేను గ్రాడ్యుయేషన్ ఫైనలియర్ చేస్తున్న రోజులవి. సెకండియర్ వరకు బుద్ధిగా, ఓపికగా, శ్రద్ధగా చదివి బిఎస్సీ రెండేళ్ళు బెస్టు మార్కులతో పాసయ్యాను. కానీ ఫైనలియర్‌లోనే మూడు, నాలుగు నెలల తరువాత నా మనసు అనుకోకుండా మారింది. చదివి ఏం చేయాలి? చదివిన వాళ్ళందరు బికారీల్లా రోడ్లెంబడి ఉద్యోగాల వేటలో తిరుగుతున్నారు. బ్రతకడానికి కాసింత పని కూడా చూపించని ఈ పాతకాలపు చదువులు చదివి ఎవరిని ఉద్ధరించాలి? ఈ విధముగా కాలేజీకి సరిగ్గా రాకపోవడం, సినిమాలు, షికార్లు అంటూ ఫ్రెండ్స్ వెంబడి వెళ్ళడం జరుగుతుండేది.

ఒకరోజు కెమిస్ట్రీ ప్రాక్టికల్స్‌కు వెళ్ళాను. సాల్ట్ అనాలిసిస్ చేస్తున్నాను. టెస్ట్ ట్యూబులో నున్న సాల్ట్‌కు డైల్యూటెడ్ బదులుగా కాన్‌సన్ట్రేటెడ్ హైడ్రోక్లోరిక్ ఆసిడ్ కలుపబోతుండగా

"అది కలుపొద్దండి! రియాక్షన్ చేంజవుతుంది. అనుకున్న రిజల్టు కాన్‌సన్ట్రేటెడ్ బదులుగా డైల్యూటెడ్ హైడ్రోక్లోరిక్ యాసిడ్‌ను కలుపండి" నా క్లాస్‌మేట్ గలగల చెప్పేసి మళ్ళీ తన టెస్ట్ ట్యూబు వంక చూసింది రియాక్షన్ కోసం.

శిలా ప్రతిమ లా నిలబడ్డానే తప్ప ఏం చెప్పిందో వినలేదు. కన్నార్పకుండా చూశానే తప్ప ఏం కలపాలో గ్రహించనే లేదు.

ఆకాశంలో మెరిసిన ఒక మెరుపు తీగ నా ప్రక్కనే యుండి ప్రాక్టికల్సు చేస్తూందనే విషయం గమనించనే లేదు. కావాలనే మళ్ళీ అడిగాను.

"ఎక్స్‌క్యూజ్ మి! కాన్‌సన్ట్రేటెడ్ కలపొద్దా?"

"నో!నో!! డైల్యూటెడ్" అంటూ నవ్వులు చిందించింది.

ఆ నవ్వు కృష్ణవేణి పరుగులా, గలగల పారే గోదారిలా, పాలనురుగులా, పవిత్ర గంగా జలంలా, పరిమళం వెదజల్లే మల్లెలా, విచ్చుకుంటున్న గులాబిలా...

ఆ రోజు పుస్తకం ముందుంచుకున్న మాటేగానీ చదవలేదు.

నా గుండె పొరల్లో ఏదో కదులుతున్న భావన!

నా మనసు దేనికొరకో చేస్తున్న అన్వేషణ!!

నా తనువు పులకించి పోతున్నట్లుగా చేతన!!!

మరునాడు బాటనీ లెక్చరర్ రానందువల్ల లైబ్రరీకి వెళ్ళాను. అక్కడ నిన్నటి వెలుగుల జిలుగు అగుపించింది. నెమ్మదిగా అక్కడికి చేరి న్యూస్ పేపరు నిమిత్తం అటు ఇటు చూస్తుంటే

"పేపరు కావాలాండీ?"

"ఆ"

పేపరు తీసుకుని ముందుంచుకున్నా గానీ మనసంతా పేపరు మీద లేదు. నెమ్మదిగా తలెత్తి చూశాను. కానీ అక్కడ లేదు. వెంటనే ఆ పేపరు టేబుల్‌పై పడేసి బయటికి వెళ్తుంటే ఎదురుగా వస్తూంది. నేరుగా నా దగ్గరకే వచ్చి

"మీ పేరు శరత్ కదండీ?"

"అవును"

"మీరేమనుకోకుంటే నేనొకటి అడగాలనుంది" అంది అమాయకంగా.

"చెప్పండి. ఏం కావాలి మీకు?" అన్నాను ఉత్సాహంగా.

"ఏం లేదు. నా ఐడెంటిటీ కార్డు మీద రెండు బుక్స్ ఆల్రెడీ తీసుకున్నాను. బాటనీ అడిషనల్ స్టడీ మెటీరియల్ కోసం ఇంకో బుక్ తీసుకోవాలనుకుంటున్నాను. మీరు లైబ్రరీలో ఏం తీసుకొనకపోతే దయచేసి..." మధ్యలోనే ఆగింది.

"దానిదేముంది లెండి. ప్రస్తుతానికి కార్డు లేదు నా దగ్గర . రేపు కావాలంటే ఇస్తాను"

"ఓ.కె."

రాత్రి నిద్రేపట్టలేదు. ఏ అర్ధరాత్రికో సడన్‌గా నిద్ర పట్టేసింది.

ఏమిటా రూపము!

అజంతా శిల్పమా!

కాళిదాసు సృష్టించిన శకుంతలా

విష్ణుమూర్తి దాల్చిన మోహినీ రూపమా...!

అప్సరసలను తలదన్నే సౌందర్యమా...!!

లైబ్రరీ దగ్గర జరిగిన సంభాషణలో ఆమె పేరు అడగనందుకు నన్ను నేనే తిట్టుకున్నాను.

మరునాడు క్యాంటీన్ నుంచి తిరిగొస్తుండగా లైబ్రరీ దగ్గర తటస్థపడింది. నా కోసమే ఎదురు చూస్తున్నట్లుంది. త్వరగా ఆమె దగ్గరికి చేరుకొన్నాను.

"ఇదిగోనండి కార్డు" అంటూ నా జేబులోంచి తీసిచ్చాను.

నా చేతిలోంచి లాక్కున్నట్లుగా తీసుకుని గిరుక్కున తిరిగి కౌంటర్ దగ్గరికి వెళ్ళింది.

'థ్యాంక్స్ కూడా చెప్పకుండా వెళ్ళిపోయిందే! అయిన మన మధ్య ఈ థ్యాంక్స్‌లన్నీ ఎందుకులే ప్రియతమా!!' మనసులో అనుకుంటూ అక్కడ నుండి కదలకుండా నిల్చున్నాను. పుస్తకం తీసుకొచ్చి నెమ్మదిగా నా వెనకే చేరి నా ఐడెంటిటీ కార్డ్‌ని మెల్లగా నా భుజాన్ని తాకించింది.

చక్రంలా యమస్పీడుగా తిరిగి

"ఓహో! మీరా... తీసుకొచ్చారా?"

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

"తీసుకొచ్చాను. మీ కార్డు తీసుకోండి. మళ్ళీ ఈ బుక్ రిటర్న్ వేసేటప్పుడు అవసరం గదా!" కిలకిల నవ్వింది.

మతి చెడినట్లుగా కళ్ళు కదిలించడమే మరిచాను. అలాగే కదలకుండా నిలబడ్డాను.

"అన్నట్టు... ఈ రోజు బాటనీ లెక్చరర్ రాలేదు. వన్ వీక్ లీవ్ పెట్టారట. కాసేపు మనం గార్డెన్‌లోకి వెళ్దామా? అదీ మీకు అభ్యంతరం లేకపోతే"

ఎంత అడ్వాన్స్‌డ్ మైండు! నా కిటువంటి సహచరిణే కావాలనుకుంటున్నాను. నా అదృష్టం పండింది. నా అదృష్ట దేవత తానే స్వయంగా నన్ను ఆహ్వానించింది. ఎన్ని జన్మల ఫలమో! ఏ దేవుని వరమో!! ఇంతకూ ఈ అందాల మూట నాకు ...

"ఏమండీ! ఏదో ఆలోచనలలో మునిగినట్టున్నారు?" నా ఆలోచనలను చీల్చుకుంటూ వచ్చిన మాటకు-

"ఆ! వస్తున్నాను... ఏం లేదు... పద వెళ్దాం...!" జవాబిచ్చాను.

ఇద్దరం కలిసి మా కాలేజీ గార్డెనులోకి వెళ్ళాము.

నేనేమి మాట్లాడకుండా కూర్చున్నాను.

"మీరు తక్కువగా మాట్లాడుతారనుకుంటాను...!"

"నో!నో!! అదేమీ లేదు... ఏముంటుంది మాట్లాడటానికి...?"

కట్టలు తెగి బయటికొచ్చిన జలప్రవాహంలా నవ్వులు చిందించింది.

అదే ... ఆ నవ్వే కావాలి. ఆ నవ్వే నా గుండెలో తెలియని గుబులు పుట్టించింది.

"శరత్!"

"చెప్పండి..."

"నౌ వి ఆర్ ఫ్రెండ్స్. నో, అండి...గిండి..."



చిన్నగా నవ్వాను.

"మరీ ఇంత తక్కువగా మాట్లా ప్రేమను మాటలలో వర్ణించలేం. ప్రేమించిన వారికే దాని విలువ తెలుస్తుంది. అదొక తీయని రాగం... కానీ ఉజ్వల.

కొందరు ఆ ప్రేమ వలలోపడి మోసపోతున్నారు. కొందరు త్యాగం చేస్తున్నారు"

"నీవెవరినైనా ప్రేమించావా"? నెమ్మదిగా అడిగింది.

"అ...దే...ం లేదండి"

"అదిగో... మళ్ళీ... గౌరవ పదాలేవో మాట్లాడుతున్నావు?"

"సారీ... అన్నట్టు నీ పేరు చంద్రిక గదూ!"

"ఊహూ! ఉజ్వల"

"అద్భుతమైన పేరు. అబ్బురంగా వుంది"

"అదేమో కానీ ... స్త్రీపై నీ అభిప్రాయం చెప్పు"

"తల్లిగా పోషిస్తుంది- చెల్లిగా లాలిస్తుంది- భార్యగా ప్రేమిస్తుంది"

"మరి ప్రేమపై..."

ప్రే...మ... నా ఎదలో ఏదో తెలియని అలజడి! ఇది ప్రేమేనా!!

ఇది పరిచయం స్నేహంగా, స్నేహం ప్రేమగా, ప్రేమ పెళ్ళిగా మారుతుందా...?

"శరత్...!" నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ పిలుపొచ్చింది.

"ఆ... అదే... అదే ఉజ్వల.

నా గుండె వేగం పెరిగింది. నాలోని ఆరాటాన్ని తెలపడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుందునా...? ఎన్నెన్నో సందేహాలు ...

"బెరుకెందుకు శరత్!" ఎవ్వరినైనా ప్రేమిస్తే చెప్పు!!"

"కాదు ఉజ్వల. నేనింకా ... ఆ ... నిర్ణయం..."

"సరేలే! నిదానంగానే తర్వాతే చెప్పుదువు కానీ ... ఇప్పుడేమంత తొందర. క్లాసు టైమవుతుంది. పద వెళదాం"

నాకు కాస్తా ఏమందని క్లాసుకెళ్ళకుండా నేరుగా ఇంటికెళ్ళాను. బెడ్‌పై పడుకొని ఏదేదో ఆలోచించాను. తానే స్వయంగా ఎవ్వరినైనా ప్రేమించావా అన్నప్పుడు ఎందుకు చెప్పలేదు నిన్నే ప్రేమిస్తున్నానని! ఒక వేళ ఇదే మాట అని వుంటే దాని పర్యావసానం నెగెటివ్‌గా వుంటే నేను తట్టుకుంటానా...?

వారం రోజుల తరువాత లైబ్రరీ నుంచి వస్తుండగా ఎదురుపడి "హలో శరత్! ఏమిటి? మూడ్ బాగాలేదా? డీలాపడ్డావేంటి?" నవ్వుతూ అంది.

"ఏం లేదు. ఉజ్వల. ఒంట్లో బాగో లేదు" నీరసంగా అన్నాను.

"నిజమా? హాస్పిటల్ కెళ్ళావా? ఇప్పుడైతే పర్వాలేదుగా!!" గబుక్కున దగ్గరగా జరిగి ప్రేమగా అంది.

"బాగానే వున్నందుకేగా కాలేజీ కొచ్చింది" చిరునవ్వుతో అన్నాను.

"థాం.క్ గాడ్ శరత్! నీ కార్డు మీద తీసుకున్న బుక్కును దయచేసి తిరిగి ఇచ్చేయవూ" అంటూ నీళ్ళు సుడులు తిరుగుతున్న కళ్ళతో ఆ బుక్కుతో పాటు ఒక చీటిని చేతిలో పెట్టి వేగంగా అక్కడి నుండి వెళ్ళి పోయింది"

ప్రియ శరత్!

ఆడదాని మనస్సు విచిత్రమైందంటారు. కానీ మన విషయంలో ... నీ మనస్సే చాలా విచిత్రమైంది. ఇన్నాళ్ళు నీ సమాధానం కోసం ఎదురు చూశాను. కానీ ఫలితం లేకపోయింది. ఆ రోజు స్త్రీపై, ప్రేమపై వెలిబుచ్చిన అభిప్రాయాలను విని నేనెంతో పొంగిపోయాను. ఎంతగానో సంబరపడ్డాను. కానీ ... తల క్రిందులైందంతా. నా కళ్ళలోని భావాన్ని, నా మనసులోని ప్రేమను అర్థం చేసుకోలేని వాడివి నీవేం ప్రేమిస్తావులే...! పరస్పర ప్రేమను తెలుపడానికి మగవాడికే ధైర్యం లేనప్పుడు నాకెంత! అయినా నేను నీకంటే కాస్త స్పీడుగానే వ్యవహరించాను. నన్ను అభిమానిస్తున్నావని, ఆరాధిస్తున్నావని ఆశపడ్డాను. కానీ నీ నుంచి ఇంత వరకు ఎటువంటి రెస్పాన్సు రాలేదు. దీనికి నేనెంతో వ్యధ చెందాను. నీ ఆలస్యానికి పర్యవసానమేంటో తెలుసా...! నా పె...ళ్ళి ...!! మన యాన్యువల్ ఎగ్జాం తర్వాత ... దయచేసి నా పెళ్ళికి మాత్రం రాకు. వచ్చినా నా మనస్సులో కలవరం లేపకు! అయినా నా మనస్సెందుకో నిన్నే కోరుతుంది. కాని విధి బలీయమైంది. ఇదంత నా తలరాత...! నా ఖర్మ...!!

ప్రేమతో
నీ ఉజ్వల

వారం, పది రోజులు దాక ఇంటి నుండి కదలలేకపోయాను. నా బాధను ఎవ్వరికి చెప్పుకోలేక నాలో నేనే తీవ్రంగా తల్లడిల్లాను. ఉజ్వల నన్ను ప్రేమిస్తుందో లేదోనని అనుమానపడ్డాను. లవ్ లెటరు ఇస్తే ఉజ్వలతో నాకున్న పవిత్ర స్నేహం కూడా నశించవచ్చనే భయపడ్డాను. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఏమి లాభం!

ప్రేమ ఒక కళ. ప్రేమించే కంటే ప్రేమింపబడడం గొప్ప ●


చిరునామా:
మూలమళ్ళ శ్యామసుందర్ రెడ్డి
దంతనూరు గ్రామము
మదనాపురం పోస్టు
మహబూబ్‌నగర్ జిల్లా -
509 110.





Heros' BS-26 TL